www.vastavam.in
# వాస్తవం.in
డిజిటల్ పత్రిక
ఎడిటర్: దండుగుల శ్రీనివాస్
News you can trust
| గురువారం | 05-06-2025 |

## రేషన్‌కార్డులియ్యాలనే ఇంగిత జ్ఞానం కేసీఆర్‌కు లేదు..!



### లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన పొంగులేటి

**ఖమ్మం- వాస్తవం ప్రతినిధి:**

ఇందిరమ్మ ఇళ్లలో అర్హులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో భాగంగా అందజేస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, పేదవారి పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విరిడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నామని వెల్లడించారు.

## కీలక కేబినెట్..!

- పాలన పరుగులు పెట్టేలా... జనం నమ్మకం ప్రోది చేసుకునేలా..!
- కొత్త నిర్ణయాలు.. పాత వాటికి మోక్షాలు..!



**(దండుగుల శ్రీనివాస్)**

పాలన పడేకేసిందనే చెప్పాలి. స్టార్టింగ్ ట్రబుల్‌ను వీడి అది ముందుకు సాగడం లేదు. ఎన్నో సాకులు సర్కార్ వెతుక్కున్నా జనం కనీసం సానుభూతి చూపకపోగా.. ఇది చేతల ప్రభుత్వం కాదు మాటల ప్రభుత్వం.. కోతలు కోసే ప్రభుత్వమని డిసైడ్ అయిపోయారు. ఈ నేపథ్యంలో ఇవాళ జరగనున్న కేబినెట్ మీటింగు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నది. పెండింగ్ పథకాలు పరుగులు పెట్టేలా , కొత్త పథకాలు పట్టలెక్కలా నిర్ణయాలుండననున్నాయి. అవినీతి మరక వేసి జనం ముందు కేసీఆర్, కేటీఆర్ ఫ్యామిలీని దోషిలా నిలిపే ప్రయత్నంలో రేవంత్ సర్కార్ ఫెయిల్ అయ్యింది. విచారణ పేరుతో చేస్తున్న కాలయాపన ఆ పార్టీలోనే తీవ్ర అసంతృప్తికి దారి తీయగా.. జనాలైతేత నమ్మడమే మానేశారు. దీంతో ఇక దీనిపై వడివడిగా చర్యలు తీసుకుని .. అవినీతి పరులు అనే ముద్రవేసి కేసీఆర్ ఫ్యామిలీని ప్రజాక్షేత్రం ముందు నిలిపే ప్రయత్నం ఇక ముమ్మరం చేయాలని రేవంత్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. రైతు భరోసా లేదు. రైతు బీమా లేదు. కొత్త పథకాల ఊసు లేదు. పాత పథకాలు పడకేశాయి. రాజీవ్ యువ వికాసం పైరవీలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. వీటన్నింటిపైనా కేబినెట్‌లో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# కేసీఆర్ భుజాలపై తుపాకీ..
# అన్నకు సూటి..!



### కవిత వేస్తున్న ప్రతి అడుగూ బీఆరెస్‌కు డ్యామేజే..!

**కేసీఆర్, కేటీఆర్‌ను ఇరకాటంలో పెట్టడమే వ్యూహం..!**

**గులాబీ పార్టీ కండువా లేదు.. భారత్ జాగృతి ముచ్చట లేదు..!**

**మేఘా కృష్ణారెడ్డిపై విమర్శలు చేసి సెల్ఫ్‌గోల్ అయిన కవిత**




**పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగుతూ నన్నెవరూ చూడటం లేదనుకుందట. కవితైతే కచ్చితంగా అట్ల అనుకోదు. ఎందుకంటే తనేం చేస్తున్నాననే విషయం తనకు ఓ క్లారిటీ అయితే ఉంటుంది. కాకపోతే సమయం వచ్చే వరకు ఇలా గోడ మీద పిల్లిలా ఉంటూ తన పని తాను చేసుకుంటూ పోతుందన్నమాట. డ్యాడీ ఎత్తేసిన ధర్నాచౌక్ దగ్గర డ్యాడీ కోసమే ధర్నా చేసింది కవిత. అది ఫెయిల్ అయింది. జాగృతి టీమ్ అంతా వచ్చి వేదిక మీద కూసుంది. ముందు మాత్రం ఎవరూ లేరు. కవిత స్పీచ్ వినడానికి. గులాబీ కండువా లేదు. ఉండదు ఇకపై. అంతా జాగృతి టీమ్. అవే కండువాలో.**

**(దండుగుల శ్రీనివాస్)**

భారత్ జాగృతి ఉండదు. తెలంగాణ జాగృతే. ఇకపై ఆమె వేసే ప్రతీ స్టెప్ కేసీఆర్, కేటీఆర్‌ను మరింత ఇరకాటంలో పడేసేవిగా ఉంటాయి. పార్టీని డ్యామేజీ చేసేవిగానే ఉంటాయి. కేసీఆర్ భుజాలపై తుపాకీ ఎక్కుపెట్టిన కవిత.. అన్నకు సూటి పెట్టింది. పార్టీ ఫండ్ 1300 కోట్లకు తండ్రి.. అన్నకే పవర్స్ ఇవ్వడం దగ్గర నుంచి మొదలైన కథ... అధికారం వచ్చినంక ఇక తను ఉనికే ఉండదనే భయం నేపథ్యంలో వచ్చిన ఆలోచనే కవిత ఈ వేరు కుంపటి ముచ్చట. కాళేశ్వరం విషయంలో తండ్రికి నోటీసులివ్వడం యావత్ తెలంగాణకు ఇచ్చినట్టేనన్న ఆమె.. మధ్యలో మేఘా కృష్ణారెడ్డి విషయాన్ని తీసుకొచ్చింది. అతనిదే ఈ ప్రాజెక్టులో మేజర్ షేర్ ఉంది కాబట్టి ఎందుకు.. నోటీసులివ్వలేదు అన్నది. అంటే తప్పు జరిగింది అని ఒప్పుకుంటున్నదా..? తండ్రికే ఎందుకిచ్చారు..? ఆయనకెందుకు ఇవ్వలే అంటున్నదా..? తండ్రే స్వయంగా మేఘాను సన్మానించిన దృశ్యాలు కూడా ఇప్పుడు పోస్ట్ అవుతున్నాయి. మరి తండ్రి మెచ్చిన కాంట్రాక్టర్ పేరును ఎందుకు తీసినట్టు.... అసలు తప్పే జరగలేదని వాదిస్తున్నప్పుడు కాంట్రాక్టర్ ముచ్చట ఎందుకు..? మేఘా పేరు తీసి ఎవరికి ఇరుకున పెట్టాలని కవిత ఆలోచన..? రేవంత్‌రెడ్డినా..? కేసీఆర్‌నా..?? ఇంటి గొడవలను, అదే తన తండ్రితో, అన్నతో ఉన్న ఆస్తుల, అధికార లొల్లిలో ఇలా జాగృతిని వేదిక చేసుకుని ఉనికి కోసం ఆమె పోరాడుతున్నదని అందరికీ అర్థమైపోయింది. ఆమె మాటలు ఎవరూ పెద్దగా పట్టించుకునేలా లేరు. తండ్రి లోపాలు, శాపాలపై లేఖనే విడుదల చేసి.. ఆపై దేవుడని చెబుతూనే ఇలా తండ్రి కోసం ఆయన పేరునే వాడుకుని పొగిడిందా..? తిట్టిందా..? అని అనుమనాలు లేవనెత్తుతూ .. తన పని తాను చేసుకుంటూ పోతోంది ఆమె. సమయం వచ్చే వరకు ఇలాగే ఉంటుంది ఆమె ప్రతీ స్టెప్ కూడా. అది పార్టీని, కేసీఆర్‌ను, కేటీఆర్‌ను ఇరకాటంలో పడేసేలాగే ఉంటాయి. డౌట్ లేదు. మరింత డ్యామేజీని చేస్తాయి. ఇందులోనూ డౌట్‌లేదు. ఇందుకు తొలి శాంపిల్ ధర్నాచౌక్ దగ్గర ఆమె చేసిన ధర్నానే.

## జెండా లేదు.. ఎజెండా లేదు..!

### నాన్న ఒక్కడే..అంతే!




**వాస్తవం ప్రతినిధి - నిజామాబాద్:**

ఆమెకు ఇప్పుడు జెండా లేదు. ఎజెండా అసలే లేదు. అన్నను ఇరుకున పెట్టాలె. నాన్నను ముందేసుకోవాలె. చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకోవాలె. అధికారం రాగానే నా వాటా ఏదీ అని అడగాలె. అంతే. అందుకే ఆమె ఇప్పుడు పార్టీ జెండా పెట్టుకోవడం లేదు. ఎవరి ఫోటోలు వాడుకోవడం లేదు. నాన్న .. నాన్న.. ఒక్కడే. అంతే. ఆమె ఇలా ఒంటరిగా వెళ్తోంది. గతంలో ఆమె పర్యటనలకు సంబంధించిన పోస్టర్ కలర్ ఫుల్‌గా ఉండేది అందరి ఫోటోలతో. ఇప్పుడు ఆమె ఉంటుంది కేవలం తండ్రి ఫోటోతో. ఇదీ ఆమె ఎటు వైపు వెళ్తోందో.. ఆమె వెంట ఎంత మంది ఉంటున్నారో తెలియజెప్పే చిత్రం.



## కర్ణాటక ప్రభుత్వం సిగ్గుతో
# రాజీనామా చేయాల్సిందే..!

ఒక క్రికెట్ టీం మీదున్న అభిమానం అనబడే పిచ్చి ఇంకొక క్రికెట్ టీం (11 మంది) నీ బలి తీసేసుకోవడం దారుణం, ఇది కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం సిగ్గుతో రాజీనామా చేసి తీర వలసిన దుస్సంఘటన. దీని వెనుక అధికార మార్పు కోసం జరిగే కుట్ర కోణం కూడా దాగి ఉండవచ్చు అనిపిస్తోంది. ఈ సంఘటన మీద కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు జరిపించాలి,ఈ సంఘటనలో మృతులకు ఇచ్చే నష్ట పరిహారాలు కూడా భారీగా వుండాలి,పైగా వాటిని ఇవ్వాల్సింది ప్రజల డబ్బు నుండి కాదు,ఐపిఎల్ ప్రాంచైస్ నుండి, విరాట్ కోహ్లీ లాంటి వారి నుండి ముక్కు పిండి వసూలు చేయాలి.

చదువుకున్న వాళ్ళు కూడా మూర్ఖుల లాగా పద్దెనిమిదేళ్ల నుండి ఎదురు చూస్తున్నాం,వచ్చి తీరాలి అంటూ అదేదో ఫుట్ బాల్ వరల్డ్ కప్పన్నట్టు పూనకాలతో ఊగిపోయారు. ఆ కప్పు మనం తయారు చేసుకున్నదే, యే ఇత్తడి గిన్నెలు తయారు చేసే వర్క్ షాప్ కెళ్ళినా తయారు చేసి ఇస్తారు. పంజాబ్ గెలవలేదని ఆక్రోశంతో ఈ మాటను అనడం లేదు నేను. ఎవరు గెలిచినా ఇది జస్ట్ ఐపీఎల్ అనే ఓ దేశవాళీ పోటీ అంతే.అక్కడున్నది విరాట్ కోహ్లీ అయినా, శ్రేయాస్ అయ్యర్ అయినా మన ప్రాణాలు వాళ్ళు సాధించే ఆ కప్ ల కంటే చాలా చాలా విలువైనవని ఈ దేశంలో ప్రతి క్రికెట్ అభిమానీ తెలుసుకోవాలి !!!

- Raghu Sreemantula

## ఆర్సీబీ విజయోత్సవాలు..
# విషాదాంతం

- తొక్కిసలాటలో 11 దుర్మరణం
- 50 మందికి పైగా గాయాలు

**వాస్తవం, బెంగళూరు:**

ఐపీఎల్-2025 కప్‌ను గెలుచుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్ విజయోత్సవాలు విషాదాంతమయ్యాయి. అభిమానులు బారీగా తరలిరావడంతో తొక్కిసలాట జరిగి 11 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 50 మందికిపైగా తీవ్ర గాయాలయ్యాయి. ఏకంగా 18 ఏళ్ల సుదీర్ఘకాలం తర్వాత ఆర్సీబీ జట్టు ఐపీఎల్ కప్పు గెలిచింది. ఇవాళ ఆ జట్టు అహ్మదాబాద్ నుంచి కర్ణాటక రాజధాని బెంగళూరుకు చేరుకుంది. నగరంలోని చిన్నస్వామి స్టేడియంలో సంబురాలకు ఏర్పాట్లు చేశారు. ఈ సంబురాల్లో పాల్గొనేందుకు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కొందరు బారికేడ్లను, పోలీసులను తోసుకుని స్టేడియం వైపు దూసుకెళ్లారు. దాంతో వారిని అదుపు చేయలేక పోలీసులు చేతులెత్తేశారు. ఈ క్రమంలో అభిమానులు గుంపులు గుంపులుగా స్టేడియంలోకి పరుగులు తీశారు. దాంతో తొక్కిస లాట జరిగింది.



## బెంగళూరు ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బెంగళూరులో జరిగిన దుర్ఘటన హృదయ విదారకమైన దని, ఈ కష్ట సమయంలో తమ ప్రియమైనవారిని కోల్పోయిన కుటుంబాల పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. దీంతో పాటు మృతుల కుటుంబాలకు పీఎంఎన్ఆ ర్ఎఫ్ నుంచి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున పరిహారం ప్రకటించారు.



## కాళేశ్వరం ఎక్కడ చూసి కట్టారో
# డాడీకి లెటర్ రాయాలి

- తెలంగాణ పౌరుషం గురించి కవిత మాట్లాడడమా?
- రాహుల్ దిగజారి మాట్లాడడం మానుకుంటే మంచిది
- బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఎద్దేవా



**వాస్తవం, హైదరాబాద్:**

అమెరికాలో ఉద్యోగం చేసిన కవితకు తెలంగాణ పౌరుషం ఎక్కడిదని బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తమ లాంటి వారికి తెలంగాణ వాదం నేర్పించింది బీజేపీ అని.. తమకు కాకుండా ఇంకెవరికి తెలంగాణ పౌరుషం ఉంటదని అన్నారు. తమది హిందుగాళ్లు బొందు గాళ్లు అన్న రక్తం కాదని.. కవిత స్టేట్‌మెంట్ ఇచ్చే ముందు స్థాయి చూసుకోవాలని విమర్శించారు. తాజాగా ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. రాహుల్ గాంధీది ఇటలీ రక్తం.. మోడీది హిందువు రక్తం అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటలీ గాంధీ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని.. అమెరికా చెప్తే వినడానికి మాది పాత భారత్ కాదు ఇది కొత్త భారత్ అని తెలిపారు. రాహుల్ టి షర్ట్ వేసుకోవడం మాని తెలివితో మాట్లాడాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ధర్నా చౌక్‌లు ఎత్తేసిందని.. కల్వకుంట్ల కుటుంబానికి, కవితకు ధర్నా చౌక్‌లో నిలబడే అర్హత లేదన్నారు. కాళేశ్వరానికి అన్ని తానే అని అపర బ్రహ్మ కేసీఆర్ చెప్పుకున్నారు.. అపర బ్రాహ్మ అని చెప్పుకున్న కేసీఆర్‌కు కూతురు కవిత డాడీ డాడీ స్ట్రక్చర్ ఎలా నిర్మించారని మరొక్క లెటర్ రాయాలని బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ ఏ కాలేజీలో చదివారు.. ఎక్కడ సివిల్ ఇంజనీరింగ్ చేశారు? ఎన్ని ప్రాజెక్టులు చేశారు? అని ప్రశ్నించారు. తాము ఇప్పటిదాకా ఈడీ ఒక్కదాన్నే చూపించామని.. మీరు చూడాల్సిన డీలు ఇంకా చాలా ఉన్నాయన్నారు. అధికార గణమంతా అందాల భామల చుట్టూ తిరిగారని.. తెలంగాణ రైతులు పండించిన పంట కొనుగోలు పూర్తిగా జరగలేదన్నారు. రైతులు వారి బాధలు చెప్పుకునేందుకు బీజేపీ భరోసాకు క్యూ కట్టారని వెల్లడించారు.